క్లుప్తంగా

కొనసాగుతున్న కబడ్డీ పోటీలు



స్టేషన్‌ఘన్‌పూర్: కడియం ఫౌండేషన్ సహకారంతో స్వాగత్‌యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు, ఛాగల్లు సర్పంచ్ పోగుల సారంగపాణి మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా కబడ్డీ అసోసియేషన్ల అనుమతితో కడియం ఫౌండేషన్ సహకారంతో ఛాగల్లులో 16వ రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం: ఏసీపీ

క్రీడల ద్వారా ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ శ్రీనివాసరావు అన్నారు. ఛాగల్లులో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడలను రెండో రోజైన శనివారం ఏసీపీ ప్రారంభించి మాట్లాడారు. క్రీడాకారుల టీషర్ట్ దాత, ఉపసర్పంచ్ పొన్న రజితరాజేష్, స్వాగత్ యూత్ అధ్యక్షుడు రాజు, రవి, శ్రీనివాస్‌రెడ్డి, ప్రభాకర్, అన్నెపు అనీల్, రామంచ రాజు పాల్గొన్నారు.

కమిటీ ఎన్నిక



చిల్పూరు: మండలంలోని శ్రీపతిపల్లి–కొండాపూర్ పంచాయతీల సరిహద్దులో ఉన్న సమ్మక్క–సారలమ్మ జాతర కమిటీని శనివారం రెండు గ్రామాలకు చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు ఎన్నుకున్నారు. చైర్మన్‌గా కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి (శ్రీపతిపల్లి), వైస్ చైర్మన్‌గా పుట్ట రాజు, కార్యదర్శులుగా మోతె మహేష్, గుగులోత్ దేవేందర్, సంయుక్త కార్యదర్శులుగా గాలి రాజు, నరాల పోతరాజు, ప్రధాన కార్యదర్శులుగా రంగు రమేష్, మోతె అనీల్, ప్రచార కార్యదర్శులుగా వల్లపు కనుకయ్య, బూర రాజు, కోశాధికారులుగా పులి సంపత్, కర్ణాకర్‌రెడ్డి, గుగులోత్ రాజు, లొడెం అశోక్, సభ్యులుగా రమేష్, కూరపాటి దేవేందర్ ఎన్నికయ్యారు.


నియామకం

పాలకుర్తి టౌన్: వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం రాష్ట్ర యూత్ కార్యదర్శిగా మండలంలోని బమ్మెర గ్రామానికి చెందిన కొండ శ్రీను నియమితులయ్యారు. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు, అధ్యక్షుడు వెన్న ఈశ్వరప్ప, పటోళ్ల సంగమేశ్వర్‌లు శ్రీనుకు నియామక పత్రం అందజేశారు.

'పార్టీకి పూర్వవైభవం తేవాలి'

దేవరుప్పుల: అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపై క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులు విశ్లేషించుకొని బీఆర్ఎస్ పూర్వ వైభవం కోసం పాటుపడాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సూచించారు. శనివారం మండల కేంద్రంలోని ఈటూరి అనసూయమ్మ, కడవెండిలో దుబ్బాక వెంకట్‌రెడ్డి, ఎండీ అబ్బాస్, రామరాజుపల్లిలో ఉప్పునూతుల వీరయ్య, దాసగాని సుశీల, నీర్మాలలో మేడ రామనర్సయ్య మృతి చెందగా బాధిత కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. నాయకులు రవి, మహేష్, హన్మంతు, లీనారెడ్డి, దామోదర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, కొల్లూరి సోమన్న ఉన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి



రఘునాథపల్లి: కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మంద వెంకటేశంయాదవ్ అన్నారు. శనివారం మండలంలోని కోమళ్లలో నిర్వహించిన వికాసిత్ భారత్ సంకల్ప్ యాత్రలో మాట్లాడారు. సర్పంచ్ బొల్లపల్లి మంజుల, బీజేపీ జిల్లా కార్యదర్శి ఉపేందర్, నరేష్, శ్రీనివాస్, అనిల్ పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భారత్' పేద కుటుంబాలకు వరం

తరిగొప్పుల: ఆయుష్మాన్ భారత్ పథకం పేద కుటుంబాలకు వరం వంటిదని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ చిట్యాల నరేందర్ అన్నారు. వికాసిత్ భారత్ సంకల్ప్ యాత్రలో భాగంగా స్థానిక ఏపీజీవీబీ ఆధ్వర్యంలో శనివారం మండలకేంద్రంతో పాటు అబ్దుల్‌నాగారంలో కేంద్ర పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఏఈఓ జయశ్రీ, రాఘలత, ఏఎన్ఎం వసంతరాణి, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

పేకాట శిబిరంపై పోలీసుల దాడి

జనగామ రూరల్: పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేసి 12 మందిని అరెస్ట్ చేసిన సంఘటన శనివారం పట్టణ శివారు క్లెం రోడ్డులో చోటు చేసుకుంది. సీఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. పక్కా సమాచారం మేరకు శనివారం సాయంత్రం పట్టణంలోని క్లెం రోడ్డులో ముళ్లపొదల్లో పేకాట ఆడుతున్న పలువురిని శనివారం జనగామ సీఐ శ్రీనివాస్, ఎస్సై అరుణ్‌తో పాటు పోలీసులు దాడి చేశారు. ఈ ఘటనలో మొత్తం 12 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.97,910, 13 సెల్‌ఫోన్లు, 8 బైక్‌లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామన్నారు.

క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి



పాలకుర్తి: మాట్లాడుతున్న దయాకర్‌రావు



నర్మెట: టీషర్టులు పంపిణీ చేస్తున్న సీఐ సాయిరమణ



బచ్చన్నపేట: క్రీడాకారులతో ఎస్సై సతీష్

పాలకుర్తి: క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. పాలకుర్తిలో యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడోత్సవాలకు దయాకర్‌రావు హాజరై పోటీలను శనివారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలతో ఆరోగ్యం, ఉపాధి లభిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా దయాకర్‌రావును యూత్ అధ్యక్షుడు ఎడవెల్లి సోమేశ్వర్ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, జెడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు, సర్పంచ్ వీరమనేని యాకాంతరావుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో ఖండాంతర కీర్తి

నర్మెట: క్రీడలతో మానసికోల్లాసం, దేహదారుఢ్యం కలుగడంతోపాటు ఖండాంతర కీర్తి లభిస్తుందని సీఐ మినుకూరి సాయిరమణ అన్నారు. సంక్రాంతిని పురస్కరించుకుని కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గంగం నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన రెండు రోజుల క్రికెట్ క్రీడోత్సవాలను శనివారం క్రీడా దుస్తులు అందించి ప్రారంభించి మాట్లాడారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ నిత్య జీవితంలో క్రీడలను భాగంగా చేసుకుని చదువుతో పాటు అన్నిరంగాలలో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కన్నెబోయిన రామకృష్ణ, బండి అశోక్, ముద్దం గట్టయ్య, మూల చందర్, గోపగోని నరేష్, ప్రజ్ఞాపురం శ్రీధర్, నర్సింహులు, కల్లూరి గణేష్, పల్లె ప్రభుదాస్, గోపగోని విక్రమం, గొట్టె రాజశేఖర్, బొమ్మె రాకేష్, ఎండి అనోస్, క్రీడాకారులు పాల్గొన్నారు.



దేవరుప్పుల: క్రీడలను ప్రారంభిస్తున్న ఎస్సై

క్రీడలతో మానసికోల్లాసం

బచ్చన్నపేట: క్రీడలు దేహదారుఢ్యంతో పాటు మానసికోల్లాసానికి దోహదపడతాయని ఎస్సై కంకల సతీష్ అన్నారు. మండల కేంద్రంతో పాటు మన్‌సాన్‌పల్లి, లక్ష్మాపూర్‌లో యువకులు నిర్వహిస్తున్న క్రీడలను ఎస్సై ప్రారంభించి మాట్లాడారు. సర్పంచ్‌లు వడ్డెపల్లి మల్లారెడ్డి, పంజాల తారశ్రీధర్ గౌడ్, నాయకులు కొండి వెంకట్‌రెడ్డి, గీస సందీప్, ప్రకాష్, బొమ్మెన ఆంజనేయులుగౌడ్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడోత్సవాలతో స్నేహపూరిత పోటీతత్వం

దేవరుప్పుల: క్రీడోత్సవాలతో యువతలో స్నేహపూరిత పోటీతత్వం పెంపొందుతుందని ఎస్సై కొంగరి శ్రవణ్‌కుమార్ అన్నారు. సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని కోలుకొండలో బుల్స్ కాలనీ ఆధ్వర్యంలో క్రికెట్, నీర్మాలలో యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ పోటీలను వారు వేర్వేరుగా ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్‌లు కూర్నాల రవి, శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, బీసీసెల్ మండల అధ్యక్షుడు గణేష్, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఒగ్గు కళాకారుల సంక్షేమానికి కృషి

ఎమ్మెల్యే కడియం శ్రీహరి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

రఘునాథపల్లి: ఒగ్గు, బీర్ల కళాకారుల సంక్షేమానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శనివారం కోడూర్‌లో కురుమ సంఘం నాయకులతో కలిసి ఒగ్గు, బీర్ల కళాకారుల నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కడియం మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఒగ్గు కళాకారులకు ఇళ్లు, పింఛన్ అందించడంతో పాటు డోలు, తదితర అంశాలపై పరిపూర్ణ శిక్షణ ఇచ్చేందుకు భవన నిర్మాణం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. అలాగే ఆ భవనానికి చుక్క సత్తయ్య నామకరణం చేస్తామన్నారు. సమావేశంలో ఎంపీపీ మేకల వరలక్ష్మి, జెడ్పీటీసీ బొల్లం అజయ్, మాజీ జెడ్పీటీసీ మారుజోడు రాంబాబు, ఎంపీటీసీ గూడెల్లి శిరీష, రాష్ట్ర ఒగ్గు బీర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఒగ్గు ధర్మయ్య, ప్రధాన కార్యదర్శి డాక్టర్ చుక్కరవి, జిల్లా అధ్యక్షుడు చౌదరిపల్లి కుమారస్వామి, సర్పంచ్ మడికంటి కరుణాకర్, మాజీ వైస్ ఎంపీపీ మల్కపురం లక్ష్మయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కులగణనతోనే రాజకీయ ఎదుగుదల

లింగాలఘణపురం: కులగణనతోనే రాజకీయ ఎదుగుదల సాధ్యమని, దేశ వ్యాప్తంగా ఈ ప్రక్రియ చేపట్టాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండల కేంద్రంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు చంద్రమౌళి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కురుమలంతా హక్కులు, ప్రాతినిధ్యం కోసం ఐక్యంగా పోరాడాలని సూచించారు. ప్రతిపక్షంగా ఉన్నప్పటికీ తప్పించుకోకుండా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. రెండో విడత గొర్రెలకు డబ్బులు కట్టిన వారికి గొర్రెలు వచ్చే విధంగా కృషి చేస్తానని, ఇందుకు ప్రభుత్వాన్ని నిలదీస్తానని చెప్పారు. సమావేశంలో జనగామ మార్కెట్ చైర్మన్ సిద్దిలింగం, నాయకులు చేవెల్లి సంపత్, బీరప్ప, విజయ్‌భాస్కర్, పీఏసీఎస్ చైర్మన్ శ్రీశైలం, ఎంపీటీసీ బిక్షపతి, శేఖర్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ అయోధ్య అక్షింతలు

నర్మెట/బచ్చన్నపేట/చిల్పూరు: పలు మండలాల్లో శనివారం ఇంటింటికీ అయోధ్య బాలరాముని అక్షింతలను డప్పు వాయిద్యాలతో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ శ్రీరాముడి జీవితం ప్రతీ ఒక్కరికి ఆచరణీయం, ఆదర్శప్రాయమని అన్నారు. నర్మెటలో సర్పంచ్ నర్రా వెంకట రమణారెడ్డి, వైస్ ఎంపీపీ మంకెన ఆగిరెడ్డి, బీజేపీ జిల్లా నాయకుడు శాతెల్లి రాజు, వంగ రవి, బిజ్జా గోవర్దన్ , బొల్లం అవినాష్, వడ్డేపల్లి క్రాంతి, కిరణ్, నీల శ్రీకాంత్, వెంకటేష్, మోహన్, గణేష్, ప్రవీణ్, వాసు, పూజారి ప్రణయ్ పాల్గొన్నారు. అలాగే బచ్చన్నపేట మండలంలో జరిగిన కార్యక్రమంలో మండల సంయోజక్ కొత్తపల్లి రాజయ్య మాట్లాడారు. దొంతుల శేఖర్, చంద్రమౌళి, జంగిలి ఆంజనేయులు పాల్గొన్నారు. చిల్పూరులోని పలు గ్రామాల్లో అయోధ్య అక్షింతల కలశంతో శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. అర్చకులు రవీందర్‌శర్మ, తోట శ్రీనివాస్, పన్నీరు అశోక్, దారం రాజన్‌బాబు, మంద రేణుక, వీరన్న, గొల్లపల్లి వాసు, తాటి సునీల్ పాల్గొన్నారు.

గ్రామాల్లో సంక్రాంతి సందడి



బచ్చన్నపేట: మండలంలోని అన్ని గ్రామాల్లో సంక్రాంతి సందడి నెలకొంది. శనివారం పలు గ్రామాల్లో సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించారు. అలాగే ఇళ్లలో పిండి వంటల తయారీలో మహిళలు బిజీ అయ్యారు. ఆడపడుచులు, బంధువుల రాకతో గ్రామాలు కళకళలాడుతున్నాయి. పిల్లలు పతంగులను ఎగురవేస్తూ సందడి చేశారు.

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి

పాలకుర్తి టౌన్: రాబోయే పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికల్లో పాలకుర్తి నియోజవర్గంలో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని ఆ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఝాన్సీరెడ్డి మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల స్ఫూర్తితో కార్యకర్తలు సమన్వయంతో పని చేసి పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలన్నారు.



పాలకుర్తి టౌన్: మాట్లాడుతున్న ఝాన్సీరెడ్డి

రజకుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా..

రజక వృత్తిదారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో తెలంగాణ రైతాంగా సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం క్యాలెండర్‌ను ఆమె అవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏదునూరి మదార్, చిట్యాల సమ్మయ్య, డాక్టర్ లోంక మలేష్, చిట్యాల వెంకన్న, భూమ రంగయ్య, రాపాక సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ..

చెన్నూరు కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు పుస్కూరి వెంగళరావు, రాఘవాపురం గ్రామానికి చెందని భరత్ చందర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా బాధిత కుటుంబాలను ఝాన్సీరెడ్డి పరామర్శించారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం..

దేవరుప్పుల: కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న ప్రతి కుటుంబానికి అండగా ఉంటామని నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. సీతారాంపురంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చీమల కొమురయ్య కుమారుడు రాము మృతి చెందగా బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. సర్పంచ్ రెడ్డిరాజుల రమేష్, నాయకులు పెద్ది కృష్ణమూర్తి, వరికెల రతన్‌జీ, గణేష్, సజ్జన్‌నాయక్ తదితరులు ఉన్నారు.

కొడకండ్ల: ప్రజల కష్టసుఖాల్లో నిత్యం పాలుపంచుకొంటూ బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. పాకాల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దోనాల శ్రీనివాస్‌రెడ్డి మృతి చెందగా గ్రామానికి చేరుకొని బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు.

పూర్వవిద్యార్థుల సమ్మేళనం



నాటి గురువులతో పూర్వవిద్యార్థులు

కొడకండ్ల: మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో 1997–98 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు శనివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. గురువులందరిని పూర్వ విద్యార్థులు ఊరేగింపుగా పాఠశాలకు తీసుకెళ్లి సన్మానించారు. ఈ సందర్భంగా గురువులు, పాఠశాలతో తమకున్న అనుబంధాన్ని పూర్వ విద్యార్థులు గుర్తుచేసుకున్నారు.

సంక్షిప్త సమాచారం

ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

జనగామ రూరల్: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని శనివారం పట్టణంలోని 5వ వార్డు ఏసీరెడ్డినగర్‌లో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఇర్రి అహల్య పాల్గొని మాట్లాడారు. రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మోకు కనకారెడ్డి ముగ్గులను పరిశీలించి విజేతలకు బహుమతులు అందజేశారు.

వినతి

పాలకుర్తి టౌన్: మంచుప్పులలో దళితుల భూ సమస్యను పరిష్కరించాలని సాధిక్ ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది సాధిక్ అలీ శనివారం ఎమ్మెల్యే యశస్వినిరెడ్డికి రాసిన వినతి పత్రాన్ని మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డికి అందజేశారు. అనంతరం మంచుప్పులలో భూ పోరాటం చేస్తున్న దళిత కుంటుబాలకు సాధిక్ ఫౌండేషన్ ఆధ్వర్యాన దుప్పట్లు అందజేశారు.

జాతర అభివృద్ధి పనులు ప్రారంభం

చిల్పూరు : చిల్పూరుగుట్ట(మబ్బుగుట్ట) జాతర ప్రాంగణంలో అభివృద్ధి పనులను జాతర కమిటీ చైర్మన్ బోళ్ల రాజ్‌కుమార్, వైస్ చైర్మన్ తోట శ్రీనివాస్ శనివారం ప్రారంభించారు.

పరామర్శ

రఘునాథపల్లి: మండలంలోని వెల్ది గ్రామానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొయ్యడస్వామి మాతృమూర్తి సంతోషా శనివారం అనారోగ్యంతో మృతి చెందింది. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి వెల్ది గ్రామానికి చేరుకొని మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

దేవరుప్పులలో..

దేవరుప్పుల: మండల కేంద్రానికి చెందిన వ్యవస్థాపక మాజీ పట్వారీ ఈటూరి లక్ష్మీనర్సింహస్వామి సతీమణి అనసూయమ్మ మృతి చెందింది. కాగా, ఆమె చిత్రపటానికి నల్సార్ విశ్వవిద్యాలయం హైదరాబాద్ వైస్ చాన్స్‌లర్ పెండ్యాల శ్రీకృష్ణదేవరావు, ఆయన సతీమణి అనురాధ శనివారం పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుమారులు కొండల్‌రావు, పద్మనాభరావు, విజయ్‌కుమార్‌లను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

పల్లగుట్టలో..

చిల్పూరు: పల్లగుట్టకు చెందిన కుంచాల మల్లమ్మ శనివారం అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న చిల్పూరు ఆలయ శాశ్వత అభివృద్ధి దాత పొట్లపల్లి శ్రీధర్‌రావు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

ఆర్థికసాయం

బచ్చన్నపేట: బండనాగారంలో బరాబరి యాదయ్య ఇటీవల మృతి చెందాడు. కాగా, బాధిత కుటుంబ సభ్యులకు గ్రామ వడ్డెర సంఘం రూ. 6వేల ఆర్థికసాయం ఆదివారం అందించింది. బాల ఎల్లయ్య, కనుకయ్య. ఉప్పలయ్య పాల్గొన్నారు.

బియ్యం అందజేత.,

జఫర్‌గఢ్: సూరారం గ్రామానికి చెందిన తాటికాయల ఐలయ్య ఇటీవల మృతి చెందాడు. కాగా, కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యం శనివారం అందజేశారు.

నేడు గోదాదేవి కల్యాణం

పాలకుర్తి టౌన్: వల్మిడి సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ఈనెల 14న ఆదివారం ఉదయం 11 గంటలకు రంగనాయక గోదాదేవి కల్యాణం నిర్వహించనున్నట్లు ఈఓ లక్ష్మీప్రసన్న శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

15న ముగ్గుల పోటీలు

స్టేషన్‌ఘన్‌పూర్: సంక్రాంతి పండుగ సందర్భంగా ఈనెల 15న ఘన్‌పూర్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించనున్నట్లు క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు అంజయ్య, సారయ్య శనివారం ప్రకటనలో తెలిపారు.

వృద్ధుడి మృతి

లింగాలఘణపురం: నెల్లుట్లకు చెందిన బండి మల్లయ్య (58) ఎంజీఎంలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు ఎస్సై ప్రవీణ్ తెలిపారు. మృతుడు గత నెల 31న సైకిల్‌పై వ్యవసాయ బావి వద్ద నుంచి వస్తూ కింద పడి యథావిధిగా ఇంటికి వెళ్లాడు. మూడు రోజులకు తల బాగా నొప్పిగా ఉందని చెప్పడంతో ఈ నెల 7న వరంగల్ ఆస్పత్రికి తీసుకెళ్లగా వైద్య పరీక్షలు చేసిన అనంతరం మెదడులో రక్తం గడ్డకట్టిందని, చికిత్స అందిస్తుండగా మృతి చెందినట్లు ఎస్సై వివరించారు.

'మోడల్' టీచర్ల సమస్యలు పరిష్కరించాలి



బుర్రా వెంకటేశంకు వినతిపత్రం ఇస్తున్న ప్రతినిధులు

జనగామ: రాష్ట్రంలోని ఆదర్శ పాఠశాలల్లో(మోడల్ స్కూల్స్) పని చేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర గెస్ట్ లెక్చరర్స్, జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమ్మంపల్లి అయిలన్న కోరారు. ఈ మేరకు ప్రభుత్వ విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం, ఎంపీ కృష్ణయ్య, మాజీ ఎంపీ మల్లు రవి, పీసీసీ ఉపాధ్యక్షుడు కిరణ్‌కుమార్‌రెడ్డి, టీపీఆర్‌టీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డిలను హైదరాబాద్‌లో కలిసి వినతి పత్రాలు అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. మోడల్ స్కూల్ గెస్ట్ లెక్చరర్లు నెలలో సుమారు 120–130 క్లాసులు బోధించినప్పటికీ కేవలం 100 తరగతులను లెక్కిస్తూ నెల రూ.18,200, అదికూడా ఏడాదిలో 9 నుంచి 8 నెలలు మాత్రమే ఇస్తున్నారని పేర్కొన్నారు. గురుకులాల్లో పనిచేసే వారికి మాత్రం రూ.24వేల నుంచి రూ.37వేల చొప్పున 11 నెలలు చెల్లిస్తున్నారని తెలిపారు. ఉద్యోగ భద్రత కల్పిస్తూ ఏడాదికి 12 నెలల పూర్తి వేతనం చెల్లించాలని, ప్రతీ సంవత్సరం ఆటోమెటిక్‌గా రెన్యువల్ చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా నెలకు రూ.42 వేల వేతనం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో మోడల్ కళాశాల గెస్ట్ టీచర్లు గాజన్ పాటిల్, కృష్ణయాదవ్, శేఖర్, ఏడుకొండలు, లింగస్వామి పాల్గొన్నారు.

హాస్టల్ భవనంలో కోర్టు ఏర్పాటుపై వాగ్వాదం

ఎమ్మార్పీఎస్ నాయకులు, లాయర్ల మధ్య గొడవ



ఇరు వర్గాలతో మాట్లాడుతున్న సీఐ రాజు

స్టేషన్‌ఘన్‌పూర్: డివిజన్ కేంద్రానికి ఇటీవల కోర్టు మంజూరు కాగా స్థానిక బస్టాండ్ సమీపాన ఉన్న ప్రభుత్వ ఎస్సీ(బీ) బాలుర వసతిగృహంలో ఏర్పాటు చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఈ మేరకు కలెక్టర్, ఆర్డీఓ ఆదేశాల మేరకు ఘన్‌పూర్ ఆర్ఐ రవీందర్ ఆధ్వర్యంలో శనివారం హాస్టల్ భవనంలోని వస్తువులను పక్కనే ఉన్న ఎస్సీ(ఏ) హాస్టల్‌లోకి తరలించే పనులు రెవెన్యూ సిబ్బంది చేస్తున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గాదె శ్రీధర్, చాడ ఏలియా, స్వేరోస్ రాష్ట్ర నాయకుడు ఇస్రం శ్రీనివాస్ అక్కడికి చేరుకుని హాస్టల్ భవనంలో కోర్టు ఏర్పాటు చేయొద్దని, వేరే భవనం చూడాలని ఆర్ఐని కోరగా.. కలెక్టర్ ఆదేశాల మేరకు పనిచేస్తున్నామని చెప్పారు. ఈ క్రమంలో అక్కడే ఉన్న లాయర్లు కనకం రమేష్, గుర్రం బాబురావు తదితరులు ఎమ్మార్పీఎస్ నాయకులతో వాగ్వాదానికి దిగారు. ఐదేళ్లుగా హాస్టల్ మూతపడి ఉంటే ఏం చేశానని ప్రశ్నించారు. ఈ క్రమంలో లాయర్లు, ఎమ్మార్పీఎస్ నాయకుల మధ్య వాగ్వాదం ముదిరింది. రెవెన్యూ అధికారులు ఇచ్చిన సమాచారం మేరకు సీఐ రాజు చేరుకుని ఇరు వర్గాలకు నచ్చజెప్పారు. అధికారుల పనులను అడ్డుకోవద్దని, ఏమైనా ఉంటే లిఖితపూర్వకంగా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించడంతో గొడవ సద్దుమణిగింది.

కవులకు పుట్టినిల్లు జనగామ



జ్ఞానపుష్పం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రజాకవి జయరాజ్ తదితరులు

జనగామ రూరల్: సమాజ మార్పు సృశించేలా కవితలు, రచనలకు నేటి తరం కవులు కృషి చేయాలని, కవులకు పుట్టినిల్లు జనగామ ప్రాంతం అని ప్రజా కవి జయరాజ్ అన్నారు. శనివారం పట్టణంలోని కామాక్షి ఫంక్షన్ హాల్‌లో సాంబరాజు యాదగిరి అధ్యక్షతన రఘునాథపల్లి మండలంలోని ఖిలాషాపురం గ్రామానికి చెందిన కవి నక్క సురేష్ రచించిన జ్ఞాన పుష్పం పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. జనగామ ప్రాంతం చైతన్యవంతమైందని, ఇక్కడి కవులు, వారి రచనలు ప్రజలను చైతన్యం చేసేవిగా ఉంటాయని అన్నారు. కార్యక్రమంలో రచయిత పాశం యాదగిరి, కవులు పసునూరి రవీందర్, పానుగంటి రామ్మూర్తి, సోమనర్సింహాచారి తదితరులు పాల్గొన్నారు.

'పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలి'



బీసీబంధు నమోదులో బీరప్ప

నర్మెట: అభివృద్ధిలో ప్రపంచదేశాల సరసన మూడో స్థానంలో భారత్‌ను నిలిపిన ప్రధాని మోదీని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప కోరారు. విశ్వకర్మ యోజన మోదీ బీసీబంధు నమోదులో భాగంగా మండలంలోని మచ్చుపహాడ్‌లో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పార్టీ అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్‌తో కలసి హాజరైన ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు కొన్నె రాజు, అనుబంధ సంఘాల జిల్లా నాయకులు నవీన్, పవన్, జంగిటి నాగేశ్వర్, లొంక కృష్ణమూర్తి, ఇట్టబోయిన రాజు, యాదగిరి, నాగరాజు, శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

కేజీకేఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

నర్మెట: తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నె వెంకట మల్లయ్యతో కలిసి సీఐ మినుకూరి సాయిరమణ శనివారం ఆవిష్కరించారు. అనంతరం మండల అధ్యక్షుడు గోపగోని యాదగిరి అధ్యక్షతన వేంకటేశ్వర దేవస్థానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వెంకట మల్లయ్య మాట్లాడారు. రాష్ట్రంలో 5 లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు గౌడ సంక్షేమం కోసం బడ్జెట్‌లో రూ. 5వేల కోట్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న పేరును పెట్టాలని కోరారు. జిల్లా కమిటీ సభ్యుడు జొన్నగోని శ్రీనివాస్, టీసీఎస్ అధ్యక్షుడు గోపగోని శ్రీధర్, మండల నాయకులు చెక్కిళ్ల వెంకటేశ్వర్లు, గోపగోని ముకుందం, శ్రీనివాస్ పాల్గొన్నారు.



క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న సీఐ, నాయకులు

సంక్షేమ పథకాలపై కళాజాతా



కళాజాతా నిర్వహిస్తున్న కళాకారులు

తరిగొప్పుల: రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలపై తెలంగాణ సాంస్కృతిక సారధి ఆధ్వర్యంలో శనివారం మండలకేంద్రంలో కళాజాతా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులు అభయహస్తం ఆరు గ్యారంటీలు, పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాజాతా బృందం సభ్యులు గడిపె బాలయ్య, గద్దర్ సాంబయ్య, తిప్పర్తి శ్రీనివాస్, బావండ్లపల్లి చిరంజీవి, ముక్కెర సంపత్‌కుమార్, ఎడవెల్లి విజయ్య పాల్గొన్నారు.